ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 06-02-2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్టు నుండి జూరాలకు 4 టి ఎం సీల నీటిని విడుదల చేయడానికి కర్ణాటక ప్రభుత్వం అంగీకరించిందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలియచేశారు.
2. వాహన కాలుష్య నియంత్రణలో భాగంగా ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టటడంతో పాటు ఈ వీ పాలసీని అమలు జరుపుతున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు సమావేశమైన కాంగ్రెస్ శాసనసభా పక్షం పలు కీలకాంశాలపై చర్చిస్తోంది.
4. కుల గణన పై ప్రజల్లో పలు అపోహాలు ఉన్నందున రీ సర్వే చేపట్టాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

---------------------------

**JUPALLY KRISHNARAO**

కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్ట్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య, ఉప ముఖ్యమంత్రి డీ. కే. శివకుమార్ ను

తెలంగాణ ప్రభుత్వం కోరింది. మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తో కూడిన ప్రతినిధి వర్గం బెంగుళూరులో ఈ మేరకు విజ్ఞాపన పత్రం అందచేసింది. ఇందుకు కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 4 టిఎంసీల నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని మంత్రి కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గుతుండటంతో గద్వాల్, వనపర్తి, కొల్లాపూర్, దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాల్లో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి తెలిపారు.

**(PN)**

---------------------

**PONNAM PRABHAKAR**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వాహన కాలుష్య నియంత్రణకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందులో భాగంగా గ్రేటర్ పరిధిలోని ఆర్టీసీ డీజిల్ బస్సుల స్థానంలో దశలవారిగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. ఆటోలు ఇతర వాహనాలను కూడా ఎలక్ట్రిక్ వాహనాల గా మార్చడానికి సహకారం అందిస్తున్నామన్నారు. ఈటో మోటార్స్ రూపొందిచిన ఫ్లెక్సీ ఏసీ ఎలక్ట్రిక్ బస్సును మంత్రి ఈ ఉదయం హైదరాబాద్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఎలక్ట్రిక్ వాహనాలకు రోడ్ టాక్స్ ,రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు

ప్రమాదాలను తగ్గించడానికి రవాణా శాఖ రూపొందించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

**(PN)**

---------------------

**CM - CLP MEETING**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ లో కాంగ్రెస్ శాసనసభా పక్షం ( సీ ఎల్ పి) సమావేశం కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది. పార్టీ రాష్ట్ర ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సమావేశానికి హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, వార్షిక బడ్జెట్ రూపకల్పనతో పాటు పలువురు ఎమ్మెల్యేల రహస్య భేటీ తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణతో పాటుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు జరుపుతున్న తీరును ప్రధానంగా చర్చ జరగనుంది. విపక్షాల దుష్ప్రచారాన్ని అడ్డుకోవడంతో పాటు ఇతర అంశాలపై నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేయనున్నారు.

**(PS)**

-----------------------

**CM DELHI TOUR**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో రేవంత్ రెడ్డి సమావేశమవుతారు. ఈ భేటీలో రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా తెలంగాణలో కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై అధిష్ఠానానికి వివరణ ఇవ్వనున్నారు. అలాగే పార్టీ పదవులపై చర్చించే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలియచేశాయి.

**(PS)**

------------------------------

**KTR**

తెలంగాణలో పాలన పక్కదారి పట్టిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు విమర్శించారు. రాష్ట్ర సచివాలయం మొదలుకొని గ్రామ సచివాలయం వరకు అదే పరిస్థితి నెలకొందని అన్నారు. గ్రామాలన్ని సమస్యల ఊబిలో చిక్కుకున్నాయని సామాజిక మాధ్యమం ఎక్స్ లో పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలన తిరిగి పాత కష్టాలను తీసుకొచ్చిందన్నారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు.

**(X)**

---------------------------

**Seethakka**

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సారధ్యంలో పలువురు గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. గిరిజన

ప్రాంతాల్లో సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలపై విజ్ఞాపన పత్రం అందచేశారు. నిన్న జరిగిన గిరిజన ఎమ్మెల్యేల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా ముఖ్యమంత్రికి అందచేశారు.

**(PS)**

------------------------

**SURYAPET SP**

ఆపరేషన్ స్మైల్ ద్వారా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు, వెట్టిచాకిరీకి గురవుతున్న 197 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు, సంరక్షులకు క్షేమంగా అప్పగించామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వీరిలో తెలంగాణకు చెందిన బాలురులు 82 మంది, బాలికలు 15 మంది ఉన్నారని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు చెందిన బాలురు 75 మంది, బాలికలు 22 మంది ఉన్నారని ఎస్పీ తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రెస్క్యూ టీమ్స్ వివిధ ప్రదేశాల్లో నిరాదరణకు, వెట్టిచాకిరీకి గురవుతున్న బాల బాలికలను గుర్తించి రక్షణ కల్పించినట్లు తెలిపారు.

**(PTC)**

----------------------------

**NLG 0 MLC NOMINATINS**

వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఘట్టంలో భాగంగా ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగుడి వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు చేసారు. నామినేషన్ల తొలి రోజు కూడా వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్

వేశారు. దీంతో ఇప్పటి వరకు ముగ్గురు అభ్యర్థుల పక్షాన 5సెట్ల నామినేషన్ లు దాఖలయ్యాయని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు.

**( పిటీసీ)**

------------------------------

**TALASANI SRINIVAS YADAV**

కులగణనను రీ సర్వే చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వే పై ప్రజల్లో అనేక అపోహలున్నాయని అన్నారు. సికింద్రాబాద్ పద్మారావు నగర్ లో పలు అభివృద్ధి పనులను శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.... BC లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, SC వర్గీకరణలో ఉన్న అయోమయాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం 2014 లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కంటే 2024 లో నిర్వహించిన సర్వే లో 62 లక్షల జనాభా తగ్గినట్లుగా చూపించారన్నారు. ఈ విషయంలో స్పష్టత రావలసి ఉందన్నారు.

**(PS)**

-----------------------------

**BETI BACHAO – BETI PADAO**

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం వనపర్తి జిల్లా లో విజయవంతంగా కొనసాగుతుంది. పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో వనపర్తి జిల్లా సంక్షేమ అధికారిణి సుధారాణి

మహిళ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలిక విద్యను ప్రోత్సాహించేందుకు చేపట్టిన  కార్యక్రమాలను ఆకాశవాణి కి వివరించారు.

------------ **బైట్... SUDHARANI------------**

**( PTC WANAPARTY)**

--------------------------

**TUITION FEES**

రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ట్యూషన్ ఫీజును సంవత్సరానికి ఒకసారి పెంచుకోవచ్చునని తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి పలు సిఫార్సులు చేసింది. అయితే, వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా ఆ పెంపు శాతాన్ని నిర్ణయించాలని పేర్కొంది. ఫీజుల నియంత్రణకు రాష్ట్ర స్థాయిలో  కమిషన్ ను, జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో కమిటీలు ఉండాలని సూచించింది. నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తే విచారణ జరిపి  జరిమానా విధించడంతో పాటు, నిబంధనలను అతిక్రమిస్తే ఆ పాఠశాల అనుమతిని రద్దు చేయాలని ప్రభుత్వానికి సూచన చేసింది.

**(PN)**

---------------------------

**PARIKSHA PE CHARCHA**

విద్యార్థులలో ప్రేరణ నింపేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన  కార్యక్రమం పరీక్షా పే  చర్చా.  ఈ నెల  28న ఈ కార్యక్రమం గతానికి భిన్నంగా, మరింత ఆసక్తికరంగా  జరగనుంది.  ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు వివిధ రంగాలకు చెందిన  సెలబ్రిటీలు  విద్యార్థులతో ముఖాముఖం కానున్నారు. సద్గురు జగ్గీ వాసుదేవ్, దీపికా పదుకొణె,  విక్రాంత్  మాసె, భూమి ఫెడ్నేకర్, మేరీ

కోమ్,  అవనీ లేకర, రుజాతా దివేకర్,సోనాలీ సబర్వాల్, రాధికా గుప్తా అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**(PN)**

-----------------------------------